క్లుప్తంగా

ఆర్థిక సాయం



ఆత్మకూరు: పట్టణానికి చెందిన షేక్ షానవాజ్ ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతూ గత కొద్ది నెలలుగా మంచానికే పరిమితం కావడంతో వైద్య ఖర్చులకు కుటుంబ సభ్యులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న సాంబ శివ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకుడు కంచి పర మేశ్వరరెడ్డి బాధితుడికి రూ.10 వేలు ఆర్థిక సాయాన్ని సోమవారం అందజేశారు. సోమ వరపు యానాదిరెడ్డి, కుడుముల సుధాకర్‌రెడ్డి, రాంపల్లి ప్రసాద్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు



ఆత్మకూరురూరల్: మండలంలోని బంట్ల పల్లిలోని ఇమ్మానుయేల్ గాస్పెల్ చర్చిలో ముందస్తు క్రిస్మస్ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక సంఘకాపరి విక్టర్‌పాల్, రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ నాయకులు రెవరెండ్, కె స్టీఫెన్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థ నలు నిర్వహించి దైవసందేశం వినిపించారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి దావా పెంచలరావు, హ్యూమన్‌రైట్స్ మండల కమిటీ అధ్యక్షురాలు మాదాల కోటేశ్వరమ్మ, తదితరులు హాజరై కేక్ కట్ చేసి సంఘ విశ్వాసులకు పంచారు.

శబరిమలకు అయ్యప్పల పయనం



కలిగిరి: మండలంలోని అయ్యప్ప మాలధారులు సోమవారం శబరిమలకు తరలివెళ్లారు. కలిగిరిలోని పర్వతవర్ధిని సమేత నాగమల్లేశ్వర స్వామి ఆలయంలో గురుస్వాములు ప్రత్యేక పూజలు చేసి అయ్యప్పలకు ఇరుముడులు కట్టారు. అనంతరం అయ్యప్పలు ఊరేగింపుగా ఆర్‌అండ్‌బీ అతిథి గృహం వద్దకు చేరుకుని ప్రత్యేక వాహనాల్లో బయలుదేరి వెళ్లారు. కుటుం బ సభ్యులు, బంధుమిత్రులు సాగనంపారు.

ఉపాధ్యాయుడి మృతికి సంతాపం

కలిగిరి: జిర్రావారిపాళెంలోని తిప్ప వద్ద ఉన్న ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కాపా చంద్రశేఖర్ (55) ఆదివారం రాత్రి గుండె పోటుతో మృతి చెందారు. వెలగపాడు పం చాయతీ కమ్మవారిపాళెంలోని నివాసంలో ఉం చిన చంద్రశేఖర్ భౌతికకాయాన్ని ఎంఈఓ సురేష్, పలువురు ఉపాధ్యాయులు సోమవారం సందర్శించి నివాళులర్పించారు.

ఎస్సై బాధ్యతల స్వీకరణ

చేజర్ల: స్థానిక పోలీసు స్టేషన్‌లో నూతన ఎస్సైగా జే తిరుమలరావు సోమవారం బాధ్య తలు స్వీకరించారు. ఇక్కడ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ప్రభాకర్ వీఆర్‌కు వెళ్లారు. ఆయన స్థానంలో తిరుపతి జిల్లా గూడూరు టౌన్ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న జే తిరు మలరావు బాధ్యతలు చేపట్టారు. నూతన ఎస్సై మాట్లాడుతూ మండలంలో శాంతి భద్ర తల పరిరక్షణకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

బైక్‌ను ఢీకొన్న కారు

–ఇద్దరికి గాయాలు



సీతారామపురం : మండలంలోని చిన్నాగంపల్లి వద్ద సోమవారం బైక్‌ను కారు ఢీకొన్న ఘటనలో ఇద్దరు గాయపడ్డారు. వివరాలు.. కార్తీక సోమ వారం సందర్భంగా బెడుసుపల్లికి చెందిన రమ ణారెడ్డి తన భార్య తిరుపతమ్మతో కలిసి భైరవకో నకు వెళ్లి తిరిగి వస్తుండగా, చిన్నాగంపల్లి వద్ద వెనుకగా వేగంగా వచ్చిన కారు ఢీకొంది. ఈ ఘటనలో రమణారెడ్డి తీవ్రంగా గాయపడగా, తిరుపతమ్మకు స్వల్ప గాయాలయ్యాయి. క్షతగా త్రులను 108 వాహనంలో ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

14 మద్యం సీసాల స్వాధీనం

కావలి: మండలంలోని చలంచర్లలో పొట్టపల్లి పుల్లమ్మ అనే మహిళ 14 క్వార్టర్ మద్యం సీసాలను అక్రమంగా కలిగి ఉండగా సోమవారం స్వాధీనం చేసుకున్నట్లు కావలి ఎక్సైజ్ సీఐ సుం కర శ్రీనివాసులు సోమవారం తెలిపారు. పుల్ల మ్మను అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. ఈ దాడుల్లో ఎస్సై ఎం.దేవిక, సిబ్బంది పాల్గొన్నారు.

మహాధర్నా జయప్రదానికి పిలుపు

ఉదయగిరి: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభి స్తున్న ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఉద యగిరి తహసీల్దార్ కార్యాలయం ఎదుట మంగళ వారం నిర్వహించే మహాధర్నాను జయప్రదం చేయాలని జిల్లా రైతు సంఘం నాయకుడు కాకు వెంకటయ్య పిలుపునిచ్చారు. అందుకు సంబం ధించిన కరపత్రాలను మండలంలోని అన్ని గ్రామాల్లో సోమవారం పంపిణీ చేశారు.

మెనూకు ధరల మంట

- భారీగా పెరిగిన నిత్యావసరాల ధరలు
- డైట్ చార్జీలు పెంచాలని నిర్వాహకుల విజ్ఞప్తి
- పాత ధరలతోనే వడ్డించాలంటున్న ప్రభుత్వం
- బిల్లుల చెల్లింపుల్లోనూ జాప్యం
- లోపిస్తున్న భోజనం నాణ్యత
- పౌష్టికాహారానికి విద్యార్థులు దూరం



సీతారామపురం: విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వడ్డిస్తున్న నిర్వాహకులు

సీతారామపురం/మర్రిపాడు: ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన నిర్వహణకు ప్రభుత్వం ఇస్తున్న డైట్ బిల్లులు చాలకపోవడంతో నిర్వాహకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగిపోయిన నేపథ్యంలో ఒక్కో విద్యార్థికి ప్రభుత్వం ఇస్తున్న నిధులు, వాస్తవ ఖర్చులకు పొంతన ఉండటం లేదు. దీంతో విద్యా ర్థులకు నాణ్యతతో రుచికరమైన భోజనం వండి పెట్టడం సాధ్యం కావడం లేదని నిర్వాహకులు వాపోతున్నారు. అంతేకాక భోజన బిల్లులు, వేత నాలు సకాలంలో ఇవ్వకపోతుండడంతో అప్పులు చేసి విద్యార్థులకు భోజనం వడ్డించాల్సి వస్తోందని ఆవేదన చెందుతున్నారు.

మండుతున్న ధరలతో...

జిల్లాలో 2,567 ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటి నుం చి పదో తరగతి వరకు 1,59,694 మంది విద్యార్థులు చదువుతున్నారు. వీరికి పాఠశాల పనిదినాల్లో మధ్యాహ్న భోజనం కింద పౌష్టికాహారం అందజేసే బాధ్యతలను మధ్యాహ్న భోజన నిర్వాహక ఏజెన్సీ లకు ప్రభుత్వం అప్పగించింది. భోజనం తయారీకి అవసరమైన బియ్యం, కోడిగుడ్లను ప్రభుత్వమే సర ఫరా చేస్తుంది.కూరగాయలు, పప్పుదినుసులు, ఇతర వస్తువులు, వంటగ్యాస్‌ను నిర్వాహకులే సమకూ ర్చుకోవాలి. ఒక్కో విద్యార్థికి గానూ 1 నుంచి 5వ తరగతి వరకు రోజుకు రూ.7.75, 6 నుంచి 10వ తరగతి వరకు రూ.8.55 చొప్పున ప్రభుత్వం డైట్ చార్జీలు చెల్లిస్తోంది. బియ్యం, కోడిగుడ్లు ప్రభుత్వం సరఫరా చేస్తున్నప్పటికీ మిగిలిన సరుకులు, కూర గాయల ధరలు మండిపోతుండడంతో ప్రభుత్వం ఇచ్చే బిల్లులు చాలడం లేదని నిర్వాహకులు వాపో తున్నారు. ఈ ప్రభావం భోజనం నాణ్యతపై పడు తోంది. ప్రధానంగా కందిపప్పు, కారం, వంటనూ నెల ధరలు గత కొద్దిరోజులు చుక్కలను చూస్తు న్నాయి. టమాట, బంగాళాదుంపలు, దొం డకాయలు, తదితర కూరగాయల ధరలు గత కొద్ది నెలలుగా కిలో రూ.50కు తగ్గడం లేదు. ఉల్లిపాయ లైతే గత ఆర్నెల్ల నుంచి కిలో రూ.50పైనే పలుకు తున్నాయి. మండుతున్న ధరలకు తోడు సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతో భోజనంలో నాణ్యత లోపిస్తోంది. ఫలితంగా విద్యార్థులు పోషకాహా రానికి దూరమవుతున్నారు.

జిల్లాలోని పాఠశాలల సమాచారం

ప్రాథమిక పాఠశాలలు	2,044
విద్యార్థుల సంఖ్య	56,680
ప్రాథమికోన్నత పాఠశాలలు	223
విద్యార్థుల సంఖ్య	18,952
ఉన్నత పాఠశాలలు	300
విద్యార్థుల సంఖ్య	84,062

మధ్యాహ్న భోజనం మెనూ

సోమవారం – పొంగలి, ఉడికించిన గుడ్డు లేదా కూరగాయల పలావ్, గుడ్డుకూర, చిక్కీ
మంగళవారం–పులిహోర, దొండకాయ పచ్చడి, ఉడికించిన గుడ్డు
బుధవారం–వెజిటబుల్ రైస్, బంగాళదుంపల కుర్మా, గుడ్డు, చిక్కీ
గురువారం–సాంబార్ లేదా పులిహోర, ఉడికించిన గుడ్డు
శుక్రవారం–అన్నం, ఆకుకూర పప్పు, గుడ్డు, చిక్కీ
శనివారం– ఆకుకూర అన్నం, పప్పుచారు, తీపిపొంగలి.

అప్పులు చేసి వడ్డిస్తున్నారు

కూరగాయల ధరలతో పాటు నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగాయి. మధ్యాహ్న భోజన పథకం నిర్వహణకు ప్రభుత్వం ఇస్తున్న డైట్ చార్జీలు సరి పోవడం లేదు. పిల్లల భోజనం కోసం అప్పులు చేయాల్సిన దుస్థితి నెలకొంది. ప్రభుత్వం ఇచ్చే చార్జీలు వడ్డీలు చెల్లించడానికే సరిపోతున్నాయి.
– రెహానాబేగం, జిల్లా మధ్యాహ్న భోజన నిర్వాహకుల సంఘం కార్యదర్శి

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం

మధ్యాహ్న భోజనం నాణ్యత పరిశీలనకు వెళ్లిన సమయంలో మధ్యాహ్న భోజన నిర్వాహకులు నిత్యావసర ధరలు పెరగడంతో ఇబ్బందులు పడుతున్నామని మా దృష్టికి తీసుకొస్తున్నారు. ధరలు పెం చాలని కోరుతున్నారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకె ళ్తాం.
– ధనలక్ష్మి, ఎంఈఓ, మర్రిపాడు

భ్రూణ హత్యలను నివారించాలి



భ్రూణ హత్యల నివారణపై పోస్టర్ల ఆవిష్కరణ

కావలి: సమాజంలో లింగ వివక్షతకు కారణమవు తున్న భ్రూణ హత్యలను శాశ్వతంగా నివారించేం దుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని కావలి ఆర్డీఓ వంశీకృష్ణ అన్నారు. కావలి ఆర్డీఓ కార్యాలయంలో కావలి డివిజన్ లింగ నిర్ధారణ నిషేధ చట్టం సలహా కమిటీ సమావేశం సోమవారం జరిగింది. ఈ కార్య క్రమానికి అధ్యక్షత వహించిన ఆర్డీఓ మాట్లాడుతూ ఆడ పిల్లలను కాపాడుకోవడం, చదివించడం ద్వారా సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. ఆ దిశగా ప్రజలను చైతన్యవంతం చేయాలని పిలుపు నిచ్చారు. అనంతరం ప్రచార పోస్టర్లను ఆవిష్కరిం చారు. కావలి డిప్యూటీ డీఎంహెచ్ఓ బ్రిజిత, కావలి డివిజన్ లింగ నిర్ధారణ నిషేధ చట్టం సలహా కమిటీ సభ్యులు మాలకొండారెడ్డి, కావలి, ఉదయగిరి సీడీపీఓలు సౌజన్య, పద్మజ, వెంగళరావునగర్ అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యాధికారి ద్వారకానాథ్ చౌదరి, కావలి టూ టౌన్ ఎస్సై కలీంఅహ్మద్, వైద్య ఉద్యోగులు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

సాగునీరు వృథా

మర్రిపాడు: మండలంలోని పెగళ్లపాడు చెరువులోని సాగునీరు వృథాగా పోతోంది. చెరువు కింద సుమారు వేయి ఎకరాలకుపైగా ఆయకట్టు ఉంది. తూము వద్ద లీకేజీ ఏర్పడడంతో సాగునీరు వృ థాగా పోతుండడంతో పంట చివరి దశలో సాగునీ టికి ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని రైతులు ఆందోళనకు గురవుతున్నారు. ఈ విష యమై ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని వారు వాపోతున్నారు. ఇప్పటికై నా ఇరిగేషన్ అధికారులు స్పందించి లీకేజీని అరిక ట్టేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

వరినాట్లు ధ్వంసం చేశారని ఫిర్యాదు

కొండాపురం: ప్రభుత్వం తమకు మంజూరు చేసిన భూమిలో ఇటీవల వరినాట్లు వేసుకోగా కొందరు ధ్వం సం చేశారని మర్రిగుంట గ్రామానికి చెందిన వృద్ధు రాలు గొర్రుముచ్చు లక్ష్మమ్మ కొండాపురం పోలీ సులకు సోమవారం ఫిర్యాదు చేసింది. 2023లో గ్రామంలోని సర్వే నంబరు 219–26లోని 86 సెంట్ల భూమిని ప్రభుత్వం తన భర్త రాగయ్యకు పట్టాగా ఇచ్చిందన్నారు. అప్పట్నుంచి తాము పొలాన్ని సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని తెలిపారు. ఇటీవల తన భర్త పక్షవాతంతో మృతి చెందాడని తెలి పింది. ఈ నెల 20న తన పొలంలో వరినాట్లు వేసు కోగా గ్రామానికి చెందిన గొర్రుముచ్చు కీర్తి, నందిని ధ్వంసం చేశారని వాపోయింది. అడ్డుకున్న తనపై దాడి చేశారని ఫిర్యాదులో పేర్కొంది.

ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలి

కావలి: పట్టణంలో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉందని, దానికి పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని కావలి రైల్ అండ్ రోడ్ ప్యాసింజర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కూనం తాతిరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ట్రంకు రోడ్డు విస్తరణకు నోచుకోకపోవడం, రోడ్డుపైనే వాహ నాలను నిలపడం, చిరు వ్యాపారులు చొచ్చుకుని రావ డం, తదితర కారణాలతో ఉదయం, సాయంత్రం వేళల్లో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంటోందని తెలి పారు. పాదచారులు సైతం రాకపోకలు సాగించేదుకు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అధికారులు స్పం దించి వాహనాలకు పార్కింగ్ సౌకర్యం కల్పించడం, ఆక్రమణలను తొలిగించడం, ట్రంక్ రోడ్డులోని రద్దీ ప్రాంతాల్లో ఫ్లైఓవర్లు నిర్మించడం, కళుగోలమ్మ ఆలయం వద్ద ఫ్లయిఓవర్ లేదా రైల్వే అండర్ పాస్ త్వరితగతిన నిర్మించడం చేయాలని సూచించారు.

పక్కాగృహాలకు దరఖాస్తుల స్వీకరణ

కొండాపురం: ప్రభుత్వం పీఎంఏవై 2.0 పథకం ద్వారా అర్హులైన పేదలకు పక్కాగృహాలను మం జూరు చేస్తోందని మండల హౌసింగ్ ఏఈ సల్మాన్ సోమవారం తెలిపారు. నివేశన స్థలాలు ఉండి పక్కాగృహాలు నిర్మించుకోవాలనుకునే వారు ఈ నెల 30లోగా స్థానిక గ్రామ సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

సీడీపీఓపై ఫిర్యాదు

కావలి: కావలి ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సీడీపీఓ సౌజ న్యపై అంగన్‌వాడీ వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్త మోచర్ల పెం చలమ్మ కావలి ఆర్డీఓ వంశీకృష్ణకు సోమవారం ఫిర్యాదు చేశారు. బుచ్చిరెడ్డిపాళెం ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సీడీపీఓగా పనిచేసిన సమయంలో ఆ ప్రాజెక్ట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న తనకు 11నెలల వేతనం ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహ రించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. 2018 నవం బర్ నుంచి 2019 సెప్టెంబర్ వరకు వేతనం, ఇతర బిల్లులు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టారని వాపోయింది.

ముగిసిన గంధ మహోత్సవం

అనుమసముద్రంపేట: గండువారిపల్లిలోని ఆస్థానా ఏ ఖాదరి మహబూబ్‌మీయా దర్గాలో రెండ్రో జులుగా జరుగుతున్న 14వ గంధ మహోత్సవం ఆదివారం అర్ధరాత్రితో ముగిసింది. గంధాన్ని ఊరేగింపుగా దర్గా వద్దకు తీసుకొచ్చి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం మహబూ బ్‌మీయా సమాధికి లేపనం చేశారు. సోమవారం చిరాగా ఉత్సవాన్ని నిర్వహించారు. దర్గా నిర్వాహ కులు సయ్యద్ మహబూబ్‌ఆలీబాషా బాబా భక్తు లకు గంధాన్ని పంచి పెట్టారు. రాత్రికి ఖవ్వాలి కార్యక్రమాన్ని నిర్వహించారు.

స్వచ్ఛ ఆత్మకూరుకు సహకరించండి

ఆత్మకూరు: స్వచ్ఛ ఆత్మకూరు సాకారానికి ప్రజలు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్ కోరారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా ప్రభుత్వం ఇప్పటికే పట్టణ ప్రజలకు తడి, పొడి చెత్తను వేర్వేరుగా అందించేందుకు ప్లాస్టిక్ బుట్టలను అందజేసిందని తెలిపారు. వీధుల్లో పడేయుకండా తడి, పొడి చెత్తను వేర్వేరుగా నిల్వ చేసి మున్సిపల్ సిబ్బంది ఇంటి వద్దకు వచ్చినప్పుడు అందజేయాలని సూచిం చారు. సేకరించిన తడి చెత్త నుంచి వర్మీకం పోస్ట్ తయారు చేసేందుకు సంపద కేంద్రాన్ని పునరుద్ధరిస్తామని తెలిపారు.

తప్పుల తడకగా ఓటర్ల జాబితాలు

బిట్రగుంట: బోగోలు మండలంలో సాగునీటి సం ఘాల ఎన్నికలకు సంబంధించి అధికారులు తయారు చేసిన ఓటర్ల జాబితాలు తప్పుల తడ కగా ఉన్నాయి. ఆయకట్టు విస్తీర్ణాలను ఇష్టారా జ్యంగా మార్చేయడంతో పాటు చనిపోయిన, ఆయకట్టుతో సంబంధంలేని రైతుల పేర్లతో ఓటరు జాబితాలను నింపేశారు. ఓటర్ల జాబి తాల్లోని తప్పులపై రైతులు రెవెన్యూ అధికారు లకు ఫిర్యాదు చేసినా పట్టించుకున్న దాఖలాలు లేవు. పైపెచ్చు ఓటరు జాబితాలకు సంబంధిం చిన వ్యవహారాలను గోప్యంగా ఉంచుతుండడం పై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే వీఆర్వోల పనితీరు, రెవెన్యూ కార్యాలయంలో దళారులు తిష్టవేయడంపై ప్రజల నుంచి తీవ్రస్థా యిలో విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేప థ్యంతో తాజాగా సాగునీటి సంఘాల ఓటరు జాబితాల తయారీలో రెవెన్యూ అధికారుల వ్యవ హారశైలి మరింత విమర్శలకు తావిచ్చేలా ఉంది. ఉదాహరణకు బోగోలు చెరువు ఆయకట్టు కింద సర్వేనంబర్ 175లో 40 సెంట్ల మాత్రమే ఉన్నట్లు ఇరిగేషన్ అధికారులు పేర్కొనగా, రెవెన్యూ అధి కారులు మాత్రం వేర్వేరు భిన్నాలను ఇదే సర్వే నంబర్లలో నమోదు చేసి ఏడు ఎకరాలకు సం బంధించిన రైతుల పేర్లను ఓటరు జాబితాలో చేర్చారు. అలాగే సర్వేనంబర్లు 20–1, 34, 35లకు సంబంధించిన రైతుల పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేయలేదు. అదే విధంగా గతంలో పొలాలు అమ్మేసిన రైతుల పేర్లు కూడా ఓటరు జాబితాల్లో దర్శనమిస్తున్నాయి. కొత్తగా భూమి కొనుగోలు చేసిన రైతులు తమపేర్లను ఓటరు జాబితాల్లో నమోదు చేయాలని రిజిస్ట్రే షన్ పత్రాలతో పాటు దరఖాస్తు చేసుకున్నా రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. చనిపోయిన రైతుల పేర్లను జాబితాల్లో నుంచి తొలగించి వారి వారసులకు ఓటు హక్కు కల్పించాలనే విజ్ఞప్తులను కూడా రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

కలెక్టర్‌కు ఫిర్యాదు

సాగునీటి సంఘాల ఓటర్ల జాబితాల్లోని అవకత వకలు, రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యంపై ఆయ కట్టు రైతులు నెల్లూరులోని కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన ప్రజాసమస్యల పరిష్కారవే దికలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు ఆధ్వ ర్యంలో కలెక్టర్‌ను కలిసి ఓటరు జాబితాల్లోని తప్పులపై సమగ్ర విచారణ చేపట్టాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు.

తప్పులు సరిచేశాం

సాగునీటి సంఘాల ఓటరు జాబితాలకు సం బంధించి అభ్యంతరాలు వచ్చిన వెంటనే విచా రణ జరిపించి తప్పులు సరిచేశాం. ఓటర్ల జాబితాలపై అభ్యంతరాలు ఉన్న ఓటర్లు సవ రించిన జాబితాల్లో వివరాలు సరిచూ సుకోవచ్చు. పాత జాబితాల్లో వివరాల ఆధారం గా ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.
–మలిశెట్టి సురేష్ బాబు, తహసీల్దార్, బోగోలు

ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా నిరసన



అల్లూరు: ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట మాలలు సోమవారం నిరసన తెలిపారు. అనంతరం తహసీల్దార్ లక్ష్మీనారాయణకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అంబే డ్కర్ యువజన సంఘం రాష్ట్రాధ్యక్షుడు ఎల్లు సాల్మన్‌రాజు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్నదమ్ములాంటి మాలలు, మాది గల నడుమ చిచ్చుపెట్టాలని కుట్రపూరితంగా ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా వ్యవహరిస్తున్నాయని, దీనిని మాల సోదరులందరూ ఖండిస్తున్నార న్నారు. ఎస్సీ వర్గీకరణను నిలిపివేయకుంటే ఉద్య మాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. సంఘ నాయకులు పీ శ్రీనివాసులు, రమణయ్య, పీ సుధాకర్, ఎం నరేంద్ర, సతీష్ గంగపట్నం, కే వెం కటేష్, ప్రణయ్, కార్తీకేయ, నవీన్ కుమార్, తదిత రులు పాల్గొన్నారు.

పరిమితి మేరకే పొగాకు పండించాలి

మర్రిపాడు: పొగాకు బోర్డు అనుమతించిన మేరకు మాత్రమేపొగాకును పండించాలని డీసీపల్లి పొగాకు వేలం కేంద్రం నిర్వహణాధికారి జీ రాజ శేఖర్ రైతులకు సూచించారు. డీసీపల్లి పొగాకు బోర్డు పరిధిలోని గండ్లవీడులోని పొగాకు రైతులకు సోమవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. గత మూడేళ్లుగా అంతర్జాతీ యంగా పొగాకు సాగు తగ్గి ధరలు ఆశాజనకంగా ఉన్నాయన్నారు. ఈ ఏడాది ప్రపంచ దేశాల్లో పొగాకు ఎక్కువ సాగుచేసే అవకాశం ఉందన్నారు. గతేడాది మాదిరిగా ధరలు ఉంటాయని రైతులు ఎక్కువ సాగుచేస్తే నష్టపోయే ప్రమాదం ఉంద న్నారు. అందువల్ల బోర్డు అనుమతించిన మేరకే నాణ్యమైన పొగాకును పండించాలని సూచించారు. అనంతరం ఎరువులు, పురుగు మందులు, సాగు నీరు, పొగాకు క్యూరింగ్‌పై అవగాహన కల్పిం చారు. ఐటీసీ మేనేజర్ వెంకటేష్, ఫీల్డ్‌ఆఫీసర్ ఆదర్శ్ జగన్నాథ్, బోర్డు సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత పశువైద్యశిబిరం

జలదంకి: మండలంలోని జమ్మలపాళెంలో పశుగ ణాభివృద్ధి సంస్థ, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్యశిబిరాన్ని సోమవారం నిర్వహిం చారు. పాడి పశువులకు గర్భకోశ పరీక్షలు నిర్వహిం చి మందులు అందజేశారు. కోవూరులోని పశుగణా భివృద్ధి సంస్థ ఉపసంచాలకులు శ్రీనివాసరావు, కావలి పశు సంవర్ధక శాఖ ఉపసంచాలకులు ఎస్ మల్లారెడ్డి మాట్లాడుతూ పాడి రైతులకు పశుపో షణ, పశుగ్రాసాల సాగు, లింగ నిర్ధారిత వీర్యం ద్వారా పెయ్యదూడలను మేలు జాతి పశువులను పొందడం, తదితరాలపై అవగాహన కల్పించారు. కావలి పశు వైద్యశాల సహాయ సంచాలకులు వైపీ కామేశ్వరరావు, జలదంకి పశు వైద్యాధికారి ప్రవీణ్, కావలి పశు వైద్యాశాల అభివృద్ధి కమిటీ సభ్యుడు మాలకొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వీధి కుక్కలకు యాంటీ రేబిస్ వ్యాక్సిన్లు

కలిగిరి: కలిగిరి పంచాయతీ పరిధిలోని వీధి కుక్క లకు పశు సంవర్ధక శాఖ ఏడీ సురేష్‌బాబు పర్యవేక్ష ణలో వెటర్నరీ అసిస్టెంట్ రవీంద్రారెడ్డి సోమవారం యాంటీ రేబిస్ వ్యాక్సిన్లు వేశారు. సచి వాలయ సిబ్బంది, పంచాయతీ కార్మికులు సహ కారం అందజేశారు.

అభివృద్ధి పనులు పూర్తి చేస్తాం



కావలి: గత ప్రభుత్వం హయాంలో ప్రారంభించి నిలిచిపోయిన అభివృద్ధి పనులను పూర్తిచేస్తామని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి తెలి పారు. కావలి మున్సిపల్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడారు. తాగునీటి సమస్య పరి ష్కారానికి ప్రాధాన్యత ఇస్తామన్నారు. కావలి నియోజకవర్గంలో ప్రభుత్వ ఇంటి స్థలం, ప్రభుత్వ పక్కాగృహం పొందడానికి అర్హులైన వారు ఈ నెల 30వ తేదీలోగా గ్రామ/వార్డు సచివాయాల్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. మున్సిపల్ కమి షనర్ శ్రావణ్ కుమార్, టీడీపీ నాయకులు మలిశెట్టి వెంకటేశ్వర్లు, గుత్తికొండ కిషోర్, గుంటుపల్లి రాజ్ కుమార్‌చౌదరి, జనసేన నాయకుడు పోబ్బా సాయి విఠల్ తదితరులు పాల్గొన్నారు.

బాలుడి వైద్యానికి చేయూత

కావలి: పట్టణంలోని గిరిజన కాలనీకి చెందిన మాకాని మల్యాద్రి, కామేశ్వరి దంపతుల కుమా రుడు శివయ్యకు వైద్యానికి జనతాపేటకు చెందిన విశ్రాంత హెచ్ఎం ఎల్ఈఆర్ లీలావతి సోమవారం ఆర్థిక సాయం అందజేశారు. 9 ఏళ్ల శివయ్య ఫిట్స్‌తో మంచానికే పరిమితమయ్యాడు. వైద్యం చేయించేందుకు ఆర్థిక స్థోమత లేక తల్లిదం డ్రులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న లీలావతి తన జన్మదినం సందర్భంగా సంయుక్త సేవా సంస్థ అధ్యక్షుడు సురేంద్ర ద్వారా ఆర్థిక సాయం అందజేసింది.

ఉపాధ్యాయుడికి పురస్కారం

ఆత్మకూరు: పట్టణంలోని జేఆర్‌పేటకు చెందిన ఉపాధ్యాయుడు ఏపీ వెంకటరెడ్డికి అభిలాష హెలి ప్సింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ ఏపీజే అబ్దుల్ కలాం లెజెండరి పురస్కారాన్ని అందజేసింది. దివంగత రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని పురస్క రించుకుని హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో సాహిత్యం, సేవ, నట నలో ప్రతిభకనబరుస్తున్న వెంకటరెడ్డిని సత్కరించి పురస్కారాన్ని ప్రదానం చేసింది.

సబ్‌రిజిస్ట్రార్ బాధ్యతల స్వీకరణ



ఉదయగిరి: ఉదయగిరి సబ్‌రిజి స్ట్రార్ కార్యాలయంలో ఇన్‌చార్జ్ సబ్‌రిజిస్ట్రార్‌గా పల్లపు మెల్కీ రోషన్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు.ఇప్పటి వరకు సీనియర్ అసిస్టెంట్ కృష్ణచైతన్య ఇన్‌చార్జి సబ్‌రిజిస్ట్రా ర్‌గా వ్యవహరించారు. నెల్లూరు సబ్‌రిజిస్ట్రార్ కార్యా లయంలో ఆడిట్ విభాగంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న మెల్కీరోషన్‌ను డిప్యుటేషన్‌పై పంపారు.

29న లేగదూడల ప్రదర్శన

వరికుంటపాడు: మండలంలోని కనియంపాడులో ఈ నెల 29న జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ సహకా రంతో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో లేగ దూడల ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు మండల ఇన్‌చా ర్జి పశువైద్యాధికారి ఎస్వీ రాఘవేంద్రశర్మ సోమవారం తెలిపారు. ఆరోగ్యకరంగా ఉన్న దూడ లను ఎంపిక చేసి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేయనున్నట్లు చెప్పారు.

వర్షాలకు జాగ్రత్తలు పాటించాలి

అల్లూరు: జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో రబీ సాగుకు సిద్ధమవుతున్న రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసా యాధికారి వెంకటేశ్వర్లు సోమవారం సూచించారు. మండలంలో రబీ నాట్లు ముమ్మరంగా సాగుతు న్నాయని తెలిపారు. వర్షాలకు నాట్లు దెబ్బతినే అవ కాశం ఉన్నందున రైతులు చూసి వేసుకోవాలని సూచించారు. నాట్లు వేసిన పొలాల్లో వర్షపు నీరు నిల్వ ఉండకుండా వెళ్లి పోయేలా చూసుకోవా లన్నారు. రైతులకు ఏమైనా సమస్యలు 79955 76699 నంబర్‌కు తెలియజేయాలని కోరారు.

లక్ష్యాలను సాధించాలి

వరికుంటపాడు: వైద్యారోగ్య సిబ్బంది కేటాయిం చిన లక్ష్యాలను నూరు శాతం సాధించాలని వైద్యాధికారిణి కరీష్మా సూచించారు. స్థానిక ప్రాథ మిక ఆరోగ్య కేంద్రంలో వైద్యారోగ్య సిబ్బందితో సోమవారం ఆమె సమీక్ష సమావేశం నిర్వహిం చారు. రికార్డులను తనిఖీ చేశారు.

రుణాల రికవరీపై దృష్టి సారించాలి

ఉదయగిరి: పొదుపు, స్త్రీనిధి రుణాల రికవరీపై వీఓఏలు ప్రత్యేక దృష్టి సారించాలని వెలుగు ఏపీఎం సయ్యద్‌ఖాజారంతుల్లా సూచించారు. స్థానిక స్త్రీశక్తి భవనంలో ఈసీ సభ్యులు, వీఓఏలతో సోమవారం ఆయన సమీక్ష నిర్వహించారు. గ్రామాల్లో లింగ వివ క్షతపై అవగాహన కల్పించి భ్రూణహత్యల నివారణకు కృషి చేయాలన్నారు.

ఉచిత మినరల్ వాటర్‌ప్లాంట్ల ప్రారంభం



వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న తాళ్లూరు కుటుంబ సభ్యులు

కావలి: చెన్నూరు, బోడగుడిపాడులో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు తాళ్లూరు రమణయ్యనా యుడు, తాళ్లూరు సుజాతమ్మ దంపతుల జ్ఞాపకార్థం గా నిర్మించిన ఉచిత మినల్ వాటర్‌ప్లాంట్లను ఆయన కుమారుడు, ఎంపీపీ తాళ్లూరు వెంకటకృష్ణప్రసాద్‌నా యుడు కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం ప్రారంభించారు. తాళ్లూరు కుటుంబ సభ్యులు చరణ్, అలేఖ్య, సుమంత్, అశ్రిత, వెంకటసాయి, శివాణి, నాయకులు, తాళ్లూరు అభిమానులు పాల్గొన్నారు.



భైరవకోనలో కార్తీక దీపాలు వెలిగిస్తున్న భక్తులు

కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా కావ లి, ఆత్మకూరు, ఉదయగిరి నియోజకవర్గాల్లోని శైవక్షే త్రాలకు భక్తులు పోటెత్తారు. కార్తీక దీపాలను వెలిగిం చి నోములు నోచుకున్నారు. కార్తీక దీప కాంతుల్లో శివాలయాలు శోభిల్లాయి. –సాక్షి, నెట్‌వర్క్



కావలి శివాలయంలో...